నేటి నుంచి ఇంటర్ పరీక్షలు షురూ

- తొలిరోజు హాజరయ్యే ఫస్టియర్ విద్యార్థుల సంఖ్య 4,251
- జిల్లావ్యాప్తంగా 17 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- ప్రతి కేంద్రం వద్ద సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా
- పకడ్బందీగా 144 సెక్షన్ అమలుకు ఆదేశాలు

జనగామ చౌరస్తా, మార్చి 4 : ఇంటర్మీడియట్ థియరీ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి జిల్లాలో ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఫస్టియర్ పరీక్షకు 4,251 మంది విద్యార్థులు హాజరవుతారని డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. పరీక్ష నిర్వహణ కోసం జిల్లావ్యాప్తంగా 17 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని ఆయన తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 9 గంటల తర్వాత 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను కూడా అనుమతిస్తామని తెలిపారు. పరీక్ష సమయానికన్నా అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకుంటే ఎలాంటి ఒత్తిడికి గురవకుండా ఉంటారని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం లోపల 3 నుంచి 5 నిఘా నేత్రాలు (సీసీ కెమెరాలు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీల్డ్ కవర్‌లో ఉన్న ప్రశ్న పత్రాలను ఓపెన్ చేయడం, పరీక్ష ముగిసిన తర్వాత జవాబు పత్రాల బండిల్స్‌కు సీల్ వేస్తారని పేర్కొన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్ష జరుగుతున్న తీరును రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రధాన కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో 144 సెక్షన్‌ను పకడ్బందీగా అమలు చేస్తారని తెలిపారు.. పరీక్ష నిర్వహణకు 17 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 17 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, ముగ్గురు కస్టోడియన్లు, 190 మంది ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించినట్లు తెలిపారు. ప్రతి కేంద్రం వద్ద వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల సౌకర్యార్థం ఒక అత్యవసర వైద్య శిబిరం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ద్రావణం అందించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి టీజీఎస్ ఆర్టీసీ ద్వారా బస్సు సర్వీసులు నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురవకుండా ఉండడానికి వారి సందేహాలను నివృత్తి చేసేలా టెలీ మానస్ 14416 నంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రైవేట్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఫీజులు చెల్లించలేదన్న కారణంతో హాల్ టికెట్లు నిరాకరిస్తే, సంబంధిత విద్యార్థులు నేరుగా ఇంటర్ బోర్డు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీ నుంచి తమ హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, దానిపై కళాశాల ప్రిన్సిపాల్ సంతకం లేకున్నా పరీక్షకు హాజరుకావొచ్చని డీఐఈవో జితేందర్‌రెడ్డి సూచించారు.

ధర్మాపురంలో కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

ఏడాదిలో 200 పని దినాలు కల్పించాలి

దేవరుప్పుల, మార్చి 4: సాగునీరందక పంటలు దెబ్బతిని కరువు తాండవిస్తున్న తరుణంలో గ్రామాల్లో కూలీల వలసలను నివారించేందుకు ఉపాధిహామీ పథకంలో ఏడాదిలో 200 పనిదినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేశ్ అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ధర్మాపురంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను వారు పరిశీలించారు. అనంతరం సింగారపు రమేశ్ మాట్లాడుతూ కూలీలకు సంవత్సరానికి 200 పనిదినాలు కల్పించడంతోపాటు రోజుకు రూ. 600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీ పనులు జరుగుతున్న ప్రాంతంలో వసతులు కల్పించాలని ఆయన కోరారు. భూమిలేని పేదలకు రూ.12 వేలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల ప్రధాన కార్యదర్శి రెడ్డిరాజుల నారాయణ, జే. శ్రీను, నర్సింహ, దస్రు, బిచ్చా, బద్రు, నవీన్, రాజన్న, కిషన్, జయరాం, గోపాల్ ఉన్నారు.

మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడుగా సుందర్

దేవరుప్పుల, మార్చి 4: మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా ఏల సుందర్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో మంగళవారం మెడికల్ అసోసియేషన్ సమావేశం నిర్వహించిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షుడిగా మునగాల ఉమాప్రకాశ్, అధ్యక్షుడిగా ఏల సుందర్, ఉపాధ్యక్షుడిగా కౌడగాని చరణ్, ప్రధాన కార్యదర్శిగా చింతకింది మహేశ్, కోశాధికారిగా అనంతుల సురేశ్, కార్యవర్గ సభ్యులుగా పంతం అశోక్, మాశెట్టి గౌతమ్, దుబ్బాక శ్రీనివాస్, బీసు ఉదయ్‌కుమార్, మహేశ్వరం వెంకటేశ్, బమ్మె శ్యాం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గుండు సుధాకర్, కొంగ సతీశ్, మామిడాల మణిప్రసాద్, నవీన్, భైరు క్రాంతికుమార్, పెండెం శ్రీను, గుమ్మడవల్లి ఏలేందర్, శ్రీకాంత్, నల్ల వీరస్వామి, సతీశ్ పాల్గొన్నారు.

'టెన్త్'లో నంబర్‌వన్ స్థానం సాధించాలి

- ఫలితాల్లో రాష్ట్రంలోనే జనగామ జిల్లా ముందుండాలి
- కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

పాలకుర్తి, మార్చి 4: త్వరలో జరిగే పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు బాగా రాసి రాష్ట్రంలోనే జనగామ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్‌లో జిల్లా విద్యాశాఖాధికారి రమేశ్‌తో కలిసి పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ఆయన ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు లక్ష్యసాధనతో చదవాలని, పంచ సూత్రాలు పాటించి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రీ ఫైనల్ పరీక్షలే వార్షిక పరీక్షలకు పునాది రాయి అన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడంతోపాటు ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. గతంలో కొందరు విద్యార్థులు గణిత సబ్జెక్ట్‌లో ఫెయిల్ అయినందున ఈసారి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని షేక్‌రిజ్వాన్ బాషా సూచించారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పదో తరగతి ఫలితాలు ఉన్నత చదువులకు తొలిమెట్టు అన్నారు. తను చిన్నతనంలో పరీక్షలంటే భయపడేవాడినని, మానాన్న ఉద్యోగ రీత్యా బదిలీ అయినందున తాను తొమ్మిదో తరగతి సగం మాత్రమే చదివి పదో తరగతిలో ప్రత్యేక ఫీజుతో ప్రవేశం పొందానన్నారు. గత ప్రశ్నా పత్రాలను అధ్యయనం చేసి టెన్త్‌లో మంచి మార్కులు సాధించినట్లు కలెక్టర్ గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారులు శ్రీనివాస్, చంద్రభాను, తహసీల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, ఆర్ఐ రాకేశ్, మండల విద్యాశాఖాధికారి పోతుగంటి నర్సయ్య, అన్నవజ్జల నర్సింహమూర్తి, వాసుదేవరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఆనంద్, శ్యామ్యూల్, ప్రధానోపాధ్యాయులు శోభారాణి, రమేశ్, వెంకటేశం, వీరమల్ల బాబయ్య, జక్కుల రవీందర్, రాపాక విజయ్, వీరమనేని వెంకటేశ్వర్‌రావు, సిస్టర్ లిజ్‌బేత్, సూర్య ప్రకాశ్, రేణురాథోడ్, నవీన, రమేశ్, సరేశ్, ఇందిర, అరుణ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రభుత్వం ఆదేశాలకనుగుణంగా గృహ వినియోగదారులు, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని, ఈ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేసి లాగ్‌బుక్‌ను పరిశీలించారు. విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలున్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ పంపుసెట్లకు కోతలు లేకుండా కరెంట్ సరఫరా చేయాలన్నారు. ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి లోడ్ పెంచాలని ఆదేశించారు. పాలకుర్తి మండలంలోని పది సబ్‌స్టేషన్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, లక్ష్మీనారాయణపురంలోని సమస్యను పరిష్కరించాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, ఆర్ఐ రాకేశ్, లైన్‌మెన్లు రాజలింగం, నర్సింహ, సిబ్బంది మహేందర్‌రెడ్డి, రామకృష్ణ, రాంబాబు, రాకేశ్, మన్విత, రామకృష్ణ, అనిల్, అపరేటర్ నహీం పాల్గొన్నారు.

అపరిచితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

జనగామ డీసీసీ రాజమహేంద్రనాయక్

సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ రాజమహేంద్రనాయక్

బచ్చన్నపేట, మార్చి 4: అపరిచిత వ్యక్తులు కనిపిస్తే అప్రమత్తంగా ఉండాలని, దీనిపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ట్రాన్స్‌కో అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పలు చోట్ల దుండగులు రాత్రి వేళల్లో వ్యవసాయ బావుల వద్ద ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేస్తూ కాపర్ వైరును చోరీ చేస్తున్నారని తెలిపారు. దీని విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందన్నారు. దుండగులు కాపర్ వైర్‌ను దొంగిలిస్తుండడంతో వ్యవసాయ పంపుసెట్లు నడువక పొలాలకు సాగునీరు అందించలేని దుస్థితి నెల కొంటున్నదన్నారు. దీనిపై రైతులతోపాటు పోలీసులు నిఘా కొనసాగించాలని సూచించారు. అనంతరం ఉత్తమ అధికారిగా ఎంపికైన జేఎల్ఎం శ్రీరాం పరశురాములకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఈ లక్ష్మీనారాయణరెడ్డి, విజయ్‌కుమార్, ఏడీఈ వేణుగోపాల్, ఏఈ రాజ్కుమార్, రాజవర్ధన్‌రెడ్డి, సట్ ఇంజినీర్లు అజయ్‌మార్, నాగరాజు పాల్గొన్నారు.

వేసవి సీజన్‌లో జాగ్రత్తలు తీసుకోవాలి

బచ్చన్నపేట, మార్చి 4: వేసవి సీజన్ సమీపిస్తున్నందున వైద్య సిబ్బంది జాగ్రత్తలను పాటించాలని మండల వైద్యాధికారి సృజన అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని గ్రామాల ఏఎన్ఎంలు. ఆశవర్కర్లతో సమావేశాన్ని నిర్వహించారు. సృజన మాట్లాడుతూ వేసవిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని, ఈజీఎస్ పనులకు వెళ్లే కూలీలకు పని ప్రదేశం వద్ద వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమ్య. మమత, ఝాన్సీ, అన్నాంబిక, అరుణ, జంగమ్మ, అనురాధ పాల్గొన్నారు.

8న జనగామ కోర్టులో
జాతీయ లోక్ అదాలత్

జనగామ చౌరస్తా, మార్చి 4 : జనగామ కోర్టు ఆవరణలో ఈ నెల 8వ తేదిన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా కోర్టు జడ్జి డీ రవీంద్ర శర్మ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కక్షిదారులు రాజీపడ తగిన క్రిమినల్, సివిల్ కేసులను సామరస్యంగా లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్‌ల వారీగా పెండింగ్‌లో ఉన్న కేసులు లోక్ అదాలత్‌లో క్లియర్ చేసుకునేలా బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు, పోలీసులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో రాజీయే రాజమార్గం అని జడ్జీ రవీంద్రశర్మ కక్షిదారులకు సూచించారు.

సాగునీరు అందించి పంటలను కాపాడాలి : సీపీఎం



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రఘునాథపల్లి, మార్చి 4: సాగునీరందించి పంటలను కాపాడాలని, ఇప్పటి వరకు ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై మంగళవారం తహసీల్దార్ మోహ్సిన్‌కు నాయకులతో కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం మహేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగానే ఈసారి పంటలకు దేవాదుల జలాలు అందలేదన్నారు. దీంతో వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఎండిపోతున్న పంటలపై రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి పరిహారం అందించాలని ఆ యన కోరారు. దేవాదుల రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొదల లవకుమార్, చిట్యాల నరేందర్, బీరయ్య, సోమయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్‌లో విద్యార్థులకు మెమెంటోలు అందిస్తున్న హెచ్ఎం సంపత్

ఖిలాషాపురం పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఘనంగా స్వయం పాలన

చాగల్లులో నిర్వహించిన స్వయంపాలనలో విద్యార్థులు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 4 : స్టేషన్‌ఘన్‌పూర్, చాగల్లులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన స్వయంపాలనలో కలెక్టర్‌గా ఏ కీర్తన, అడిషనల్ కలెక్టర్‌గా కే నవ్య, ఆర్డీఓగా సంధ్య, డీఈవోగా కే వాసవి, ఏఎంసీగా గౌరేశ్వరి, హెచ్ఎంగా జీవన, ఫిజికల్ డైరెక్టర్‌గా అరుణ్, ప్రత్యేక టీచర్లుగా శివాంజలి, అక్షర వ్యవహరించినట్లు పాఠశాల హెచ్ఎం సంపత్ తెలిపారు. చాగల్లు జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన స్వయంపాలనలో డీఈవోగా ఎస్ అక్షయ, ఎంఈవోగా కే అఖిల్, హెచ్ఎంగా కందుల తేజస్విని, ఆఫీస్ సబార్డినేట్‌గా సాత్విక తోపాటు ఎన్‌సీసీ, పీఈటీలుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలను అందించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో చదువుపై మరింత ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం అంజిరెడ్డి, ఉపాధ్యాయ కార్యదర్శి కొల్లూరి ప్రకాశం పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండలంలోని ఖిలాషాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. హెచ్ఎంగా శాగ కిరణ్మయి, డీఈవో గా స్వప్నిక, ఎంఈవోగా తరుణ్, అటెండర్‌గా రాహుల్, 15 మంది విద్యార్థులు సబ్జెక్ట్ టీచర్లుగా వ్యవహరించారు. విద్యార్థుల బోధనపై న్యాయ నిర్ణేతలుగా ఎం రాములు, ప్రవీణ్ కుమార్ వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ భారత రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు బూరుగు లావణ్య మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, పని విభజన, బోధన విలువలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్‌రెడ్డి శ్రీనివాస్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

విద్యార్థులకు నూతన పద్ధతిలో పాఠాలు బోధించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జీసీడీఓ గౌసియా

లింగాలఘనపురం మార్చి 4: మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు గణితం, సామాన్యశాస్త్రంలో నూతన పద్ధతిలో విద్యా బోధన అందించాలని జీసీడీవో గౌసియా అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలోని ఉపాధ్యాయులకు ఐఐటీ గాంధీనగర్ గుజరాత్ వారు ఉపాధ్యాయులకుగణితం, సామాన్యశాస్త్రంలో బోధనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌసియా మాట్లాడుతూ ప్రతి సోమవారం, గురువారం రోజున జూమ్ మీటింగ్ లింక్ ద్వారా బోధన అందించాలన్నారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు మెళకువలు తెలుసుకొని గణితం, సామాన్యశాస్త్రం, భౌతిక శాస్త్రంపై అవగాహన పెంచుకుంటారని ఆమె వివరించారు. దీంతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధుడి మృతి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 4 : మండలంలోని పాంనూర్ గ్రామానికి చెందిన బాల్నె నర్సయ్య (65) ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చెందిన బాల్నె నర్సయ్య మంగళవారం సాయంత్రం బహిర్భూమికి చెరువు వద్దకెళ్లాడు. ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందాడు. ఇతడు తన సోదరుడి వద్ద ఉంటున్నట్లు సమాచారం.



కార్తీక్‌ను అభినందిస్తున్న హెచ్ఎం నరసింహారెడ్డి

జాతీయస్థాయి పోటీల్లో
వేల్పుల కార్తీక్‌కు గోల్డ్ మెడల్

చిల్పూరు, మార్చి 4 :మండలంలోని పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి వేల్పుల కార్తీక్‌కు షూటింగ్‌బాల్ పోటీల్లో గోల్డ్‌మెడల్ లభించింది. ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు నల్లగొండలో నిర్వహించిన నాలుగో సౌత్ జోన్ జాతీయ స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ విభాగంలో కార్తీక్ పాల్గొని ప్రతిభ చూపాడని షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. కార్తీక్‌తోపాటు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జే దేవ్‌సింగ్‌ను ప్రధానోపాధ్యాయుడు కేతిడి నరసింహారెడ్డి, చిల్పూరు దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

చాగల్లులో బోర్డు మార్చిన అధికారులు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

బోర్డుపై రంగు వేసిన అధికారులు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 4 : మున్సిపాలిటీలో విలీనమైనా జీపీ బోర్డు మార్చని తీరుపై 'నమస్తే తెలంగాణ'లో సోమవారం వెలువడిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ గత జనవరి 27న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చాగల్లు గ్రామం మున్సిపాలిటీలో విలీనం కాగా ఆదివారం వరకూ గ్రామ పంచాయతీ బోర్డు మార్చకపోవడంతో ' విలీనమైనా.. మార్చని బోర్డు' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బోర్డుపై జీపీగా ఉన్న పేరును తుడిచివేశారు.

నేడు ఎక్సైజ్ ఆఫీస్‌లో వాహనాల వేలం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 4 : స్టేషన్ ఘన్‌పూర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆఫీస్‌లో బుధవారం వాహనాలకు వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల తెలిపారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి ఆదేశాల మేరకు వివిధ కేసుల్లో పట్టుబడిన రోడ్ వారంటీ కలిగిన నాలుగు వాహనాలకు ఉదయం 11 గంటలకు వేలం వేస్తామని ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని సూచించారు.

ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న మీనా

నర్మెటలో ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

నర్మెట, మార్చి 4: మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ మీనా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపుల్లో రికార్డులు, స్టాకు వివరాలను ఆమె పరిశీలించారు. రైతులకు అసౌకర్యం లేకుండా ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట ఏఈవోలు, ఫర్టిలైజరు షాపుల యజమానులు ఉన్నారు.

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

'నీట్' పరీక్ష కేంద్రాల పరిశీలన

జనగామ చౌరస్తా, మార్చి 4 : నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన నాలుగు పరీక్ష కేంద్రాలను మంగళవారం వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండేరి చేతన్ నితిన్‌తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. స్థానిక గీతాంజలి పబ్లిక్ స్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్, యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ పరీక్షకు జిల్లాలో 850 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన బెంచీలు, కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు, సీసీ కెమెరాలు, లైటింగ్, సీలింగ్ ఫ్యాన్లు, భద్రత దృష్ట్యా ప్రహరీ గోడ, నిరంతర విద్యుత్ సరఫరా వంటి మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రమేశ్, జీసీడీవో గౌసియా బేగం, నీట్ జిల్లా కోఆర్డినేటర్ శిల్పా, సీఐ దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేలం నిర్వహిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

ఆలయ భూముల కౌలుకు వేలం

లింగాలఘనపురం, మార్చి 4: మండలంలోని జీడికల్ సీతారామచంద్ర స్వామి దేవస్థానం పేరున గల 72 ఎకరాల 2 గుంటల భూమికి కౌలు వేలాన్ని మంగళవారం నిర్వహించారు. ఆలయ ఈవో కొండబోయిన రాములు మాట్లాడుతూ వేలంలో ఎనిమది మంది డిపాజిట్లు చెల్లించారని తెలిపారు. అత్యధిక వేలం రూ.2 లక్షల 45 వేలకు సూధగాని జయరాములు మూడు సంవత్సరాల వరకు కౌలు కాస్తు చేసుకునేలా హక్కు పొందారని వివరించారు. గత సంవత్సరం రూ. 2 లక్షల 34 వేలు రాగా ఈసారి రూ. 11 వేలు అదనంగా సమకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు ఉప్పలమ్మ దేవస్థానం(అమ్మబావి) జనగామ ఈవో శ్రీ కొండబోయిన రాములు, ఈవో చిందం వంశీ, రికార్డ్.అసిస్టెంట్ భరత్, మల్లేశ్, అర్చకులు పాల్గొన్నారు.

ఘనంగా లైన్‌మెన్ల దినోత్సవ వేడుకలు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 4 : విద్యుత్ శాఖ లైన్‌మెన్ల దినోత్సవ వేడులను డివిజన్ కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ విద్యుత్ సిబ్బందిని టౌన్ ఏఈ శంకర్ ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ లైన్‌మెన్ వ్యవస్థ విద్యుత్ శాఖకు వెన్నముఖ లాంటిదని, వారి నిరంతర కృషితోనే సంస్థ మనుగడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సబ్ ఇంజినీర్ కే.బొల్లు హరిత, ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్, లైన్‌మెన్‌లు లకావత్ రామాచారి, వాసం శ్రీధర్, అల్లం సదన్, సురేందర్ రెడ్డి, సందీప్, అన్వర్ పాషా, యుగేందర్, అసిస్టెంట్ లైన్‌మెన్లు నాగరాజు, అశోక్ పాల్గొన్నారు.

బోధకాలు వ్యాధిగ్రస్తులకు మెడికల్ కిట్ల పంపిణీ

చిల్పూరు, మార్చి 4 : మండలంలోని చిన్నపెండ్యాలలో బోధకాలు వ్యాధిగ్రస్తులకు మెడికల్ కిట్లను డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్ పంపిణీ చేశారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులు ప్రజల ఆర్యోగం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నదన్నారు. దీనిని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్ట